ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 27.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉగ్రవాదం నుండి తనను తాను రక్షించుకునే హక్కును భారతదేశం వినియోగించుకుంటుందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు.

2. ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ SIR భాగంగా నోటీసులు జారీ చేసిన వ్యక్తుల ఇళ్లకు బూత్ స్థాయి అధికారులు (BLOలు) వెళ్లి, అవసరమైన పత్రాలను సేకరిస్తారని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకుంటారు.

4. వినియోగదారుల సౌకర్యార్థం అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఈరోజు తెరిచి ఉంటాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

5. 2026 ఆసియా క్రీడల్లో విజయం సాధించిన భారత క్రీడాకారులను, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి అభినందించారు.

-------------------------------

**Jaishankar UNGA**

ప్రపంచవ్యాప్తంగా సంఘర్షణలు కొనసాగుతున్న ఈ సమయంలో అన్ని పక్షాలు సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను తగ్గించాలని, ఇంధన, వాణిజ్య ప్రవాహాలకు అంతరాయం కలగకుండా చూడాలని భారతదేశం పిలుపునిచ్చింది. నిన్న రాత్రి న్యూయార్క్ లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ప్రసంగిస్తూ.. యుద్ధాల

పర్యవసానాలు ప్రత్యక్షంగా పాల్గొంటున్న దేశాలకే కాకుండా, వాటి సరిహద్దులకు చాలా దూరంలోని దేశాలు  కూడా అనుభవించాల్సి వస్తోందని అన్నారు. ముఖ్యంగా ఆహార, ఇంధన భద్రత రంగాలలో పరిస్థితిని మెరుగుపరచడానికి ఏదైనా చేయడానికి భారతదేశం సిద్ధంగా ఉందని జైశంకర్ అన్నారు. దీర్ఘకాలంగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ కీలకమైన అంతర్జాతీయ ఆందోళనగా మిగిలి ఉందని మంత్రి అన్నారు. శత్రుత్వాలకు ముగింపు పలకాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన పిలుపును పునరుద్ఘాటించారు.

**S/B - JAISHANKAR**

ఉగ్రవాదం నుండి తనను తాను రక్షించుకునే హక్కును భారతదేశం వినియోగించుకుంటుందని జైశంకర్ అన్నారు. సరిహద్దులు దాటి చేసే ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదం ప్రపంచ వ్యవస్థకు ప్రత్యక్ష సవాలు అని ఆయన అభివర్ణించారు.

కృత్రిమ మేధ గురించి డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ, దేశాలు తమ జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా సొంత నమూనాలను ప్రణాళికలను అభివృద్ధి చేసుకోగలగాలని అన్నారు.

**NSD**

---------------------------

**Amit Shah - Mata Amritanandamayi**

మాతా అమృతానందమయి చూపించే కరుణ ప్రజలను ఏకం చేస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కేరళంలోని కొల్లంలో జరిగిన మాతా అమృతానందమయి 73వ జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన 'విశ్వ సేవా దినం' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మాతా అమృతానందమయి ఆశీస్సులతో 'నషా ముక్త్ భారత్' ఉద్యమం గొప్ప విజయాన్ని సాధిస్తుందని హోం మంత్రి పేర్కొన్నారు. సేవను ఒక లక్ష్యంగా మార్చుకోవడం ద్వారా ఆమె ఆదర్శంగా నిలిచారని, ఇతరులకు సేవ చేయాలనే స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు చేరే ఒక ఉద్యమంగా ఆమె తీర్చిదిద్దారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ పి.ఎస్. శ్రీధరన్ పిళ్ళైకి అమిత్ షా 'అమృత కీర్తి' పురస్కారాన్ని ప్రదానం చేశారు. అలాగే, అస్సాం వరద సహాయ నిధికి సంబంధించి రెండు కోట్ల రూపాయల చెక్కును కూడా ఆయన స్వీకరించారు.

## S/B – AMIT SHAH

బ్లూ ఎకానమీలో కేరళం రాష్ట్రానికి  అపారమైన సామర్థ్యం ఉందని, సహకార రంగం దానిని సద్వినియోగం చేసుకోవాలని అమిత్ షా అన్నారు. కేరళంలోని కుందరలో నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (NCCF) ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కేంద్రంలో ప్రత్యేక సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దిశగా చర్యలు తీసుకోవడం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారిందని అమిత్ షా తెలిపారు.

**NSD**

---------------------------

**BJP - EC**

ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (SIR) ప్రక్రియపై ప్రతిపక్ష పార్టీలు చేసిన ఆరోపణలను భారతీయ జనతా పార్టీ ఖండించింది. ఈ ఆరోపణలు అత్యంత దురదృష్టకరమని పార్టీ పేర్కొంది.  న్యూఢిల్లీలో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ... SIRకు సంబంధించిన అన్ని నిర్ణయాలు ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు ఎన్నికల కమిషనర్ల ఆమోదంతోనే తీసుకున్నట్లు ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో స్పష్టం చేసిందని తెలిపారు. దేశవ్యాప్తంగా SIR ప్రక్రియ కొనసాగుతోందని, ఎవరికీ ఓటు హక్కును నిరాకరించడం లేదని కమిషన్ స్పష్టం చేసిందని రవిశంకర్ ప్రసాద్ పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (SIR) సందర్భంగా నోటీసులు జారీ చేసిన వ్యక్తుల ఇళ్లకు బూత్ స్థాయి అధికారులు (BLOలు) వెళ్లి, అవసరమైన పత్రాలను సేకరిస్తారని ఎన్నికల సంఘం తెలిపింది. ఆ తర్వాత BLOలు ఆ పత్రాలను ECINet ప్లాట్‌ఫారమ్‌లో అప్‌లోడ్ చేస్తారని పేర్కొంది. న్యూఢిల్లీలో ఎన్నికల సంఘం నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**NSD**

--------------------------

**World Tourism Day**

అంతర్జాతీయ పర్యాటక దినోత్సవాన్ని ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ప్రజల మధ్య సంబంధాలను పెంపొందిస్తూ సంస్కృతి, ఆర్థిక అభివృద్ధిలో పర్యాటక రంగం ప్రాధాన్యతను ఈ ఉత్సవాలు తెలియజేస్తాయి. ఈ ఏడాది ఇతివృత్తంగా పర్యాటక అభివృద్ధిలో డిజిటల్ ఎజెండా, కృత్రిమ మేధా ఉపయోగాన్ని ఎన్నుకున్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగే వేడుకల్లో భాగంగా, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ భారతదేశ పర్యాటక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి, మెరుగుపరచడానికి పలు కీలకమైన కొత్త కార్యక్రమాలను ఆవిష్కరించనున్నారు. ఇ-వీసా, ఇన్క్రెడిబుల్ ఇండియా డిజిటల్ ప్లాట్‌ఫామ్ వంటి కార్యక్రమాల ద్వారా భారతదేశం తన డిజిటల్ పర్యాటక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తోంది. 2014లో ఇ-వీసా సౌకర్యం ద్వారా అంతర్జాతీయ ప్రయాణాన్ని క్రమంగా సులభతరం చేసింది, ఇది ఇప్పుడు 172 దేశాల పౌరులకు అందుబాటులో ఉంది.

**NSD**

--------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకోనున్నారు. కాగా నెలవారీగా ప్రసారమయ్యే ఈ రేడియో కార్యక్రమంలో ఇది 138వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్ అంతటా, ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్‌లో, న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. అలాగే, ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పీఎంఓ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసారం ముగిసిన వెంటనే ఈ కార్యక్రమ తెలుగు అనువాదాన్ని వినవచ్చు.

**NSD**

--------------------------

**Seetharaman Bluru**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న బెంగళూరులో జరిగిన ఐఐటి మద్రాస్ పూర్వ విద్యార్థుల సమావేశ సదస్సులో ఐఐటి-మద్రాస్ యూనికార్న్ వెంచర్ ఫండ్‌ను ప్రారంభించారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందడాన్ని మంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. దీనికి నిర్మాణాత్మక సంస్కరణలు, సంస్థాగత బలోపేతం, లక్షిత విధాన చర్యలే కారణమని ఆమె పేర్కొన్నారు. డాక్టర్ సంతన్ పాల్, బి. సంబమూర్తి రచించిన 'క్యాష్‌లెస్ నేషన్: హౌ యూపీఐ చేంజ్డ్ ది నేషన్' అనే పుస్తకాన్ని కూడా ఆమె విడుదల చేశారు.

యూనికార్న్ ఇండియా వెంచర్స్‌తో భాగస్వామ్యంతో ఐఐటి మద్రాస్ ప్రారంభించిన ఈ నిధి, ప్రారంభ దశ స్టార్టప్‌లకు 5 నుండి 20 కోట్ల రూపాయల వరకు అందిస్తుంది. దీనికి సెబీ ఆమోదం లభించింది.

**NSD**

--------------------------

**Naidu ECI**

ఎన్నికల సంఘం జారీ చేసిన ఏకగ్రీవ వివరణ, దేశ రాజ్యాంగ సంస్థల సమగ్రతను, విశ్వసనీయతను పునరుద్ఘాటిస్తుందని, వాటి చుట్టూ ఉన్న అన్ని అపోహలకు తెరదించుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అన్నారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించిన నిర్ణయాలు సమిష్టిగా, స్థిరపడిన సంస్థాగత నియమాలను ఖచ్చితంగా పాటిస్తూనే తీసుకుంటారని ఆయన ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పును ప్రతిబింబిస్తాయని, పటిష్టమైన ప్రజాస్వామ్యంలో విజయాలు, అపజయాలు రెండింటినీ హుందాగా, వినయంగా స్వీకరించడమే నాయకత్వం అని ఆయన అన్నారు. దేశ రాజ్యాంగ సంస్థల పట్ల గౌరవం అత్యంత కీలకమని, భారతదేశ ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం పార్టీలకు అతీతంగా నాయకులందరి సమిష్టి బాధ్యత అని చంద్రబాబునాయుడు అన్నారు.

**NSD**

--------------------------

**BANK OPEN SUNDAY**

వినియోగదారుల సౌకర్యార్థం అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఈరోజు తెరిచి ఉంటాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు బ్యాంకు ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (UFBU) పిలుపునిచ్చిన మూడు రోజుల దేశవ్యాప్త బ్యాంకు సమ్మెను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈరోజు అన్ని బ్యాంకు శాఖలు, కార్యాలయాలు, ఏటీఎం-అనుసంధాన శాఖలు, కరెన్సీ చెస్ట్‌లు పూర్తిస్థాయిలో పనిచేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతి మంజూరు చేసిందని  పేర్కొంది.

**NSD**

---------------------------

**VP Asian Games Wishes**

2026 ఆసియా క్రీడల్లో విజయం సాధించిన భారత క్రీడాకారులను, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకున్న భారత పురుషుల కబడ్డీ జట్టుకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి శుభాకాంక్షలు తెలిపారు.

పురుషుల, మహిళల జట్లు రెండూ స్వర్ణ పతకాలు సాధించి అగ్ర స్థానాన్ని కేవసం చేసుకోవడంతో కబడ్డీలో భారత్ చారిత్రాత్మక డబుల్ స్వీప్ సాధించిందని రాష్ట్రపతి సోషల్ మీడియా పోస్ట్ లో అభినందించారు.

**NSD**

---------------------------

**UTTARAKHAND-CHAR DHAM YATRA**

ప్రతికూల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉత్తరాఖండ్‌లోని చార్ ధామ్ యాత్రను ఈరోజు వరకు నిలిపివేశారు. యాత్రికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు.వాతావరణ పరిస్థితులను గమనిస్తూ ఉండాలని, యంత్రాంగం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని యాత్రికులకు సూచించారు.

**NSD**

---------------------------

**SHUKLA MP-II 27.09.2026**

**JAISHANKAR-UNGA**

India has called upon all parties to exercise restraint, de-escalate tensions, ensure protection of civilians, and uninterrupted flow of energy and commerce during ongoing conflicts. Addressing the UN General Assembly in New York last night, External Affairs Minister S. Jaishankar pointed out that the repercussions of wars are experienced far outside the borders of directly engaged nations. He said, hostilities continue to destabilise global security, threatening progress and slowing development far beyond their immediate regions. Dr. Jaishankar said, India is prepared to do everything possible to help improve the situation, particularly in the areas of food and energy security. Referring to the protracted Russia-Ukraine conflict, the minister said the ongoing war remains a critical international concern and echoed Prime Minister Narendra Modi's call for an end to hostilities. On the Gulf conflict, Dr. Jaishankar said the hostilities are exacerbating an already difficult situation. Turning to maritime security, he said attacks on commercial ships and seafarers in the Gulf and from the Red Sea to the Black Sea are unacceptable. External Affairs Minister also underscored the imperative of ensuring stable distribution channels for food grains and energy resources.

Dr Jaishankar said that India will exercise its right to defend itself against terrorism. He called state-sponsored terrorism with a cross-border purpose a direct challenge to the global order. External Affairs Minister said governments engaged in such practices must be held accountable and the financing of terrorism must be exposed and countered.

Dr. Jaishankar said the world is witnessing weaponisation of everything, from finance and market access to supply chains and technology. He said countries are responding by reducing risks and diversifying their ties. Dr. Jaishankar described a "4F crisis" confronting the Global South - the security of food, fuel, fertiliser and finance. He said India's growth and public services have improved the prospects of one-sixth of humanity. He cited 600 major Indian development projects in 78 countries, spanning infrastructure, manufacturing, agriculture, information technology and capacity building.

On artificial intelligence, Dr Jaishankar said, countries should be able to develop their own models and deployment plans in line with national priorities. He said India will make AI part of its partnership agenda with the

Global South. External Affairs Minister said that countries should be free to develop artificial intelligence systems that serve their own priorities. He described AI as a tool that can empower people, support economic growth and help address challenges on a large scale.

**CB/ANI/IANS/PTI/0514**

**BISHAL EP-I 26.09.2026**

**SITHARAMAN- ECONOMIC GROWTH**

Finance Minister Nirmala Sitharaman has expressed confidence that India can achieve economic growth of over 10 per cent, stressing on the need for greater adoption of technology and innovation. Speaking at an IIT Madras Alumni Association event, Ms Sitharaman said higher growth would accelerate the journey towards Atmanirbhar Bharat and Viksit Bharat, but would require greater efforts from all stakeholders.

The Finance Minister highlighted the growing contribution of startups and called for technology-driven innovations to reach every sector, particularly agriculture. She said drones, geospatial tools and technology-enabled harvesting are improving productivity and connecting farmers with markets.

Ms. Sitharaman also highlighted the use of POS machines in fertiliser distribution to prevent pilferage and help farmers determine appropriate fertiliser quantities. She said technology can also help address excessive use of fertilisers and pesticides and reduce soil and water contamination.

**<><><>SHIWAM/PTI/1757**

**BISHAL EP-I 26.09.2026**

**REV EC - BLO VISIT HOME**

The Election Commission today said that Booth Level Officers (BLOs) will visit the homes of individuals who have been issued notices during the ongoing Special Intensive Revision (SIR) to collect the required documents. The BLOs will subsequently upload the documents on the ECINet platform. The decision was taken during a meeting held by Election Commission in New Delhi. The Commission clarified that such persons will not be called for hearing by Electoral Registration Officer. It said that hearings will be conducted only in exceptional circumstances, preferably through online mode. The Commission also said that, if a hearing is required, the elector

may authorize any adult member of their family to appear on their behalf. The District Election Officers will also create adequate number of help desks and hold special camps for the people living in night shelters, labor, poor people and homeless.

A Committee headed by the Senior Deputy Election Commissioner, and comprising an independent expert from IIT and IIIT, will review ECINET to double-check that it complies with the provisions of the Acts and Rules. The Comittee will submit its report to the Commission. The Commission said, in the past few months, various upgradations of the portal have already been made based on the inputs from State Chief Electoral Officer.

The Election Commission said that the order for the Special Intensive Revision, SIR issued for all the States and UTs were taken unanimously. More from our correspondent.

**(V/C - DIPENDRA/SUPARNA)**

***The SIR has been completed in 20 States and UTs including Bihar and West Bengal. The Commission said that any person whose name has been left out during SIR and wants to include their name can apply to the concerned Electoral Registration Officer. The Chief Electoral officer, District Election Officer and Electoral Registration Officer will launch a special drive for enrolment of these electors. Following a request from the Chief Electoral Officer of Delhi, the deadline for filing claims and objections has been extended until 30th October. The deadline for disposing of notices, claims and objections has also been extended till 30 November this year. With Dipendra Kumar, Suparna Saikia, Akashvani News Delhi.***

<><>DIPENDRA/1854

**BISHAL** **EP-I** **26.09.2026**

**BJP - EC**

The BJP has condemned the allegations leveled by opposition parties, particularly the Congress, against the Election Commission on SIR as extremely unfortunate. Addressing a press conference in New Delhi today, senior BJP leader Ravi Shankar Prasad said the Election Commission has issued a press note stating that all decisions related to the Special Intensive Revision (SIR) were taken with the consent of the Chief Election

Commissioner and both Election Commissioners. Mr Prasad welcomed the statement issued by the Election Commission. The BJP leader said that the Commission has maintained that SIR is underway across the country and noone is being deprived of their right to vote. He said that the Keralam Congress acknowledged that SIR was a reason for its victory, as the process removed fake voters who had illegally registered.

(**Byte - Ravi Shankar Prasad)**

**<><>DIPENDRA/1932**

**BISHAL::RZ EP-I 26.09.26**

**AMIT SHAH-KERALAM-MATA AMRITANANDAMAYI**

Union Home Minister Amit Shah has said that the compassion of Mata Amritanandamayi brings people together. He was speaking at the Viswa Seva Dinam event held as part of Mata Amritanandamayi's 73rd birthday celebrations in Kollam, Keralam today. The Home Minister said that the Nasha Mukt Bharat campaign for a drug-free India would achieve great success with the blessings of Mata Amritanandamayi. She has set an example by turning service into a mission and has transformed the spirit of serving others into a movement that has reached people across the globe, the Minister added. Mr Shah presented the Amrita Keerthi Award to former Governor P. S. Sreedharan Pillai at the ceremony. He also received a cheque for two crore rupees towards the Assam flood relief fund.

<><><><>

**ANILA BALAKRISHNAN/ THIRUVANANTHAPURAM/MAIL/1938**

**BISHAL EP-I 26.09.2026**

**PREZ-KABADDI TEAM**

President Droupadi Murmu has extended her greetings to the Indian Men's Kabaddi Team on winning the Gold Medal at the 2026 Asian Games. In a social media post, the President highlighted that with both the Men's and Women's teams securing top honors, India has achieved a historic golden double sweep in Kabaddi. The President praised the athletes, stating that this twin victory showcases the team members' exceptional skill, composure, resilience, and outstanding teamwork that paved the way for India's triumph.

**SAKLEN/1801HRS**

**BISHAL EP-I 26.09.2026**
**VP-ASIAN GAMES WISHES**

Vice President C P Radhakrishnan has congratulated Indian players for securing victory in the ongoing Asian Games 2026. In a social media post, the Vice President extended greetings to Indian Men's Kabaddi Team on retaining the Gold Medal. He also congratulated Tajinderpal Singh Toor on winning Silver in the Men's Shot Put, and Prachi Choudhary on securing Bronze in the Women's 400 meter.

Mr Radhakrishnan said that these remarkable achievements reflect determination and sporting excellence, bringing immense pride to the nation. He wished them for many more successes in the future.

**SAKLEN/2032HRS**

**BISHAL EP-I 26.09.2026**
**NAIDU - ECI**

Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu has said that the unanimous clarification issued by the Election Commission, reaffirms the integrity and credibility of the country's constitutional institutions and puts to rest all the misconceptions surrounding it. In a social media post, he said that the decisions concerning the Special Intensive Revision of electoral rolls are taken collectively and in strict adherence to established institutional protocols. Mr Naidu noted that attempts to undermine global confidence in India's democratic framework or electoral processes for short-term political gains are deeply unfortunate. He added that electoral outcomes reflect the people's mandate and in a robust democracy, leadership also means accepting both victories and defeats with grace and humility. Mr. Naidu noted that respect for country's constitutional institutions is paramount, and it is the collective responsibility of leaders across party lines to uphold public confidence in India's democratic process.

<><>SAKLEN/2041

**WORLD TOURISM DAY**

World Tourism Day is being celebrated across the globe today. The day highlights the importance of tourism in connecting people, fostering cultural exchange, and supporting economic development. The theme for this year is Digital Agenda and Artificial Intelligence to Redesign Tourism. It highlights the role of technology in shaping the future of tourism. Talking to Akashvani News, Tourism Secretary Bhuvnesh Kumar said that tourism is a major contributor to the economy and employment generation. Highlighting the message of Unity in Diversity, he said that from the Himalayas in the north to the ocean in the south, along with the Northeast, this country offers rich wildlife, culture and heritage.

**(Byte- Bhuvnesh Kumar (NSD AIR GROUP)**

Our correspondent reports that initiatives such as Swadesh Darshan 2.0, PRASHAD, cruise tourism and tourism skill development are expanding destinations, improving visitor experiences and creating livelihood opportunities.